
# కథ



గడియారం ఏడు గంటలు కొట్టింది. అటెండరుని ఆఫీసుకి తాళాలు వేయమని చెప్పి, మెట్లు దిగా. ఫియెట్‌ని గారేజి లో నుంచి తీసి, రోడ్డు మీదికెక్కేసరికి, అటెండరు తాళం చెవులు తీసుకొచ్చి యిచ్చాడు.

విజయవాడలో బందరు రోడ్డుమీద మెర్క్యురీ లైట్ల వెలుగులో నెమ్మదిగా కారు నడుపుతుంటే ఎంతో హాయిగా వుంటుంది నాకు. నా ఫ్రెండ్స్ అంటూంటారు, కారునంత నెమ్మదిగా నడపడం యింకెవ్వరికీ రాదేమోనని.

రియల్ వ్యూ మిర్రర్‌లో వెనక్కి వెళ్ళిపోతున్న బిల్డింగులు, కార్లు, స్కూటర్లు...ఎవరు...ఎవరు...ఎక్కడో చూసినట్లుంది.

మిర్రర్‌ని సరిచేశా...అవును...రేణుక... బస్ స్టాపులో రేణుక...ఆశ్చర్యంగా...ఆనందంగా కూడా...

కారుని వెనక్కి నడిపా.

అక్కడున్నవాళ్ళు ఆశ్చర్యంగా చూశారు, వాళ్ళలో ఎవరికోసమా అని

రేణుక నన్ను గమనించలేదు.

ఆమె దగ్గరకు కారు పోనిచ్చి, 'రేణూ' అన్నా.

ఎవరాని నావైపు చూసి, ఒక్కమారుగ ఆశ్చర్యపోయినట్లు ముఖం పెట్టింది.

'మీరు...మీరు...రవి...ఎంత కాలమైంది చూసి!''

''నేను కూడా, నువ్వేనా అని ఆశ్చర్య పోయా...కమాన్...ఎక్కడికి...దింపుతాను...'' అన్నా, ఎడమచేత్తో తలుపు తెరుస్తూ.

రేణుక వచ్చి కారులో కూర్చుంది.

ఎక్కడ వుండడం? పెళ్లయిందా? మీవారు? ఎంతమంది పిల్లలు" ఏమిటేమిటో ప్రశ్నలు వేశా.

కిలకిలా నవ్వింది.

అదే నవ్వు.

"అయ్యాయా ప్రశ్నలు? మా యింటికి నడు. అవే తెలుస్తాయి"

ఆమె డైరెక్షన్‌లో కారు పోనిచ్చా.

తాళం తీసి తలుపు తెరిచింది.

ఇల్లు అందంగా అలంకరించబడి వుంది.

''కూర్చో. ఇప్పుడే తయారయి వస్తా'' అంటూ ఫ్రీజర్ నుంచి మంచినీళ్లిచ్చింది.

ఒక్కతే వుందేమిటి! ఆయన, పిల్లలు ఎక్కడికైనా వెళ్లారేమో!

చాలామంద్ర స్వరంలో ఇంగ్లీషు మ్యూజిక్ వినిపిస్తోంది.

చుట్టూ నీలి రంగు కర్టెన్లు. గదంతా నీలం రంగుగా వుంది. చాలా వింత టేస్టులు రేణుకవి.

షవర్ లోంచి నీళ్ల శబ్దం.

టేబుల్ మీద ఫెమినా తిరగేస్తూ కూర్చున్నా.

''ఇంక చెప్పు...'' తడి జుట్టుని ఆరేసుకుంటూ ఎదురుగా కూర్చుంది.

''ఏం చెప్పమను! ఇలా కలుస్తావని అనుకో లేదు. చాలా ఆనందంగా వుంది. ఎన్నేళ్ళు!''

''లెక్కెడదాం'' అంటూ నవ్వుతూ లేచి, ఫ్రిజ్ తెరచి, రస్నా గ్లాసులో పోసి, ఐస్ క్యూబ్స్ వేసి యిచ్చింది.

''పెళ్లయిందా? పిల్లలు?''

''ఒక బాబు, ఒక పాప''

''పాప పేరు?''

''నీ పేరే...రేణుక,'' ఇన్‌స్టాంటేనియస్‌గ అబద్ధం చెప్పా.

ఆ చిన్న అబద్ధం ఫలితం ఆరోజు ఊహించ లేకపోయా.

రేణుక కళ్లల్లో మెరుపు.

''అంత గుర్తున్నానా!''

''మరచిపోయే బంధమా మనది!''

''రవీ!'' ఆ నీలి నీడల్లో ఆమె కళ్లల్లో తడి స్పష్టంగా కనపడింది.

ఆమె సెంటిమెంటుమీద దెబ్బకొట్టా, నాలోని క్రూరత్వానికి నేనే ఆశ్చర్యపోయి వుంటా.

''ఆ రోజు మా అన్నయ్య ఇంకో ఉద్యోగం చూసుకుని కాకినాడ వదలి వెళ్లకుంటే మనం యిలా జీవితంలో విడిగా వుండేవాళ్లం కాదు'' చాలా చీప్‌గా మాట్లాడ్తోందామె.

''రేణూ, రిజల్ట్స్ రాగానే కాకినాడ వచ్చా. మి అన్నయ్యతో మాట్లాడి నిన్ను నాదానిని చేసుకుందామని. మా అమ్మ, నాన్న కూడా ఒప్పుకున్నారు. నా అడ్రసు కూడా నీకివ్వ

# ఊబి

— టి.ఎస్. హారగోపాల్



లేదు...ఎంత బాధపడ్డావో...'' నిజాన్ని కర్కశంగా వొక్కేశా. అమ్మ, నాన్న ఓ పెద్దింటి పిల్లని కుదిర్చి, ఉద్యోగం కూడా చూపి పెట్టేసరికి, రేణుకు కేమీ సమాధానం చెప్పాలా

అన్న నా పెద్ద సమస్య రేణుకవాళ్ళు కాకినాడ వదలివెళ్ళిపోవడంతో తీరిపోయింది. ఆరోజు అలా కలసిరాకపోతే, నేనీరోజు ఓ మిలియనీర్ కాకపోయేవాడినేమో!

"మీ ఆయన...పిల్లలు..."

"తొందరపడ్తావే...చెప్తా" ఆమె కేమైనా యిబ్బందేమో చెప్పడం అని వూరుకున్నా.

"నేను నీలాగా భార్య, ఒక బాబు, ఒక పాప అని షార్ట్‌కట్‌లో చెప్పదలచుకోలా. పెద్ద లాంగ్ స్టోరీలా చెప్పదలచుకున్నా..." నవ్వుతూ అంది.

ఆమె అందంలోని రహస్యమేమిటో!

అందమా!

కాదు, అందం కంటే ఆమెలోని నిర్లక్ష్యం.

స్వతంత్ర భావాలు.

మాటల గారడి.

ఆమెని జీవితంలో కలుసుకున్న నాటి నుండి ఆమె ఎదురుగా వున్నంతసేపు ఆమెనే చూస్తూ వుండాలనే బలీయమైన కోరిక. ఆమె ముంగురులతో ఆడుకోవాలనే కోరిక.

ఆమె వుంచీ, లేని నడుము వంక చూస్తూ, కాలం గడిపేయాలని కోరిక.

రెండు సంవత్సరాలు అలా గడిపా. జీవితంలో పిచ్చెక్కలేదు, అంతే. పరీక్షలెలా పాసయ్యానో నాకే తెలియదు.

ప్రేమ, ఆకర్షణ, అందం కంటే డబ్బు పదవి ముఖ్యం అనిపించిందో, మా పెద్దవాళ్ళ నన్ను అలా మలిచారో...రేణుకని మరచిపోయా

జీవితంలో ఊహించని సంఘటనగదా, తేరుకోలేక ఎక్కువ మాట్లాడలేకపోతున్నా. చాలా సంవత్సరాల గ్యాప్‌వల్ల ఫ్రీగా మాట్లాడ లేకపోతున్నా.

"రవీ, వంట చేసేస్తా, భోజనం చేసి వెళ్ళు" అంది రేణుక.

"నో,నో యిప్పుడేం వద్దు" అన్నా.

"ఏం, మా చెల్లాయి ఎదురుచూస్తూ వుంటుందా!"

"చాలా టైమయింది, మళ్ళా కలుస్తా"


"మళ్ళీ...రేపు సాయంత్రం ఆరింటికి వెయిట్ చేస్తూ వుంటా రవీ!"

"అలాగే, గుడ్‌నైట్" అని చెప్పి బయటకు నడిచా.

కారు నడుపుతూ ఆలోచిస్తున్నా.

రేణుక...ఒంటరిగానే వుంది...పెళ్లి కాలేదా...రేపు రమ్మంది...ఊహించని ఆహ్వానం...వెల్దామా, వద్దా...ఇంత కాలానికి రేణుకతో...ఏమీ మార్పులేదు...అదే ఉత్సాహం, అదే ధైర్యం, అదే అదే విచ్చలవిడితనం.

రేణుక ఎంత విచ్చలవిడిగా వుండేది!




మూడవ సంవత్సరం బి.ఏ. చదువు తున్నాం. హాస్టల్‌కి వెళ్లడానికి సెంటర్లో బస్సెక్కా.

నేనూ, రాంగోపాల్.

బస్సంతా ఖాళీగా వుంది.

రామారావుపేట సెంటరు.

బస్సాగగానే యిద్దరమ్మాయిలు ఎక్కారు.

మేమిద్దరం ఏవో కబుర్లు చెప్పు కుంటున్నాం.

"ఛ, బస్‌లో కలర్ లేదే" అంటూ ఎక్కింది తెల్లటమ్మాయి.

"కలర్ లేకపోతే ఫర్వాలేదు ఎక్కవే" వెనక నుంచి ఓ నల్లమ్మాయి ఆమెని తోస్తూ ఎక్కింది.

మగవాళ్లని 'కలర్' అని పిలవడం మాకు షాక్ యిచ్చింది.

అప్పటికే తమాయించుకుని, "మేము వున్నాంలే పాపా, బస్సెక్కు" అన్నా నేను.

నల్ల కళ్లద్దాల్లోంచి వెనక్కి చూసి, 'హాయ్' అంది ఆ తెల్లమ్మాయి.

'హాయ్' అన్నా నేను.

'ఊరుకోవే' నల్లమ్మాయి.

'ఈ బ్యూటీ నెక్కడా చూడలేదురా' అన్నా రాంగోపాల్‌తో బిగ్గరగా.

"నేనెక్కువ ఇంట్లోనే వుంటానండీ..." వినయం నటిస్తూ ఆమె సమాధానం.

"రేయ్, ఆమె మనల్ని ఇండైరెక్ట్‌గా రోడ్ రోమియోలంటోందిరా", అన్నాడు మావాడు.

'వెల్ కాచ్‌డ్' అందామే, కళ్లద్దాలు సవరించు కుంటూ.

'కాచ్‌డ్ కాదు, కాట్' అన్నా దెబ్బ కొట్టాననుకుంటూ.

"కాట్ ఓల్డ్ లాంగ్వేజి. కాచ్‌డ్ అమెరికాలో లేటెస్టు ప్రయోగం. లెర్న్ అమెరికన్ ఇంగ్లీష్ పుస్తకం చదువుకోండి' ఆమె వాగ్ధాటికి నోరు వెళ్ళబెట్టా.

భానుగుడి సెంటరులో వాళ్లిద్దరూ దిగేశారు.

మావాడు వద్దని వారించడం వల్ల నేను వాళ్లని ఫాలో అవలేకపోయా.

ఆ రాత్రల్లా నాకు నిద్రపట్టలేదు. ఇన్నేళ్లలో ఇంత డేరింగ్ గాళ్ని చూడలా.

"రవీ, రవీ" అంటూ పిలుపు విని తలుపు తెరిచా.

ఎదురుగా మా సుబ్బారావన్నయ్య. "రా, రా అన్నయ్యా" అంటూ మంచం, కుర్చీలు సర్దా.


మెస్‌లో టిఫిన్ చేస్తూ వుంటే, "సెకండియర్ తప్పావట గదా! బాబాయ్ నీ గురించి గొడవ చేస్తున్నాడు. మా ఫ్రెండ్ రామారావ్‌తో నీ గురించి చెప్పి వెల్దామని వచ్చా" అన్నాడు అన్నయ్య.

నన్ను రామారావు గారింటికి తీస్కుని వెళ్లాడు. ఆయన మా కాలేజీలో మెకానికల్ లెక్చరర్.

"అప్పుడప్పుడూ వస్తుంటాడు, తెలియనివి చెప్పు. ప్రాక్టికల్స్‌లో, సెషనల్స్‌లో హెల్ప్ చేయ్."

"ఇంజనీరింగ్ కాలేజీలో ఇలా మార్కులు పంచు కోవడమేనా అన్నయ్యా, ఎవరిష్టం వచ్చిన వాళ్లకి వాళ్లు", లోపలి నుంచి ఓ అమ్మాయి కంఠస్వరం.

"తప్పమ్మా, యిలా రా. మా ఫ్రెండ్ సుబ్బారావూ వాళ్ల తమ్ముడు రవి. మా కాలేజీలో




థర్డియర్. మా చెల్లెలు రేణుక, కొద్దిగా చిలిపి."

తలెత్తి చూశా, చిన్న బస్సులో అమ్మాయి. షాకు తిన్నా.

ఆ అమ్మాయి చిలిపిగా నవ్వుతోంది.

"ఇంజనీరింగ్‌లో కూడా ట్యూషన్లు ఏమి టన్నయ్యా?" నాకు తల కొట్టేసినట్టనిపించింది.

"ట్యూషన్ అనకూడదమ్మా గైడెన్స్, అంటే..."

"ఏం చదువుతున్నావ్ పాపా?" మా అన్నయ్య ప్రశ్న.

"ఫస్టియర్ బి.ఏ."

ఆ అమ్మాయి ఎక సక్కానికి ట్యూషన్ వద్దనుకున్నా, కానీ ట్యూషన్ పేరుతో వీళ్లింటికి రావచ్చు, ఆ అమ్మాయితో స్నేహం చేయవచ్చు అనుకున్నా.

"సెకండియర్ అశ్రద్ధ చేశానండ్, ట్యూషన్ అవసరం లేదు, ఇప్పుడైనా డౌట్స్ వుంటే వస్తా"

'సుబ్బారావ్, మీ తమ్ముణ్ని రెండేళ్లలో డిగ్రీతో పంపే బాధ్యత నాది!' రామారావు గారు వాగ్దానం చేశారు.

'తథాస్తు' రేణుక దీవిస్తున్నట్టుగా అంది. వాళ్లు నవ్వారు, నాకూ నవ్వాగలేదు.

"థాంక్యూ" అన్నా రేణుకతో.

మెట్లు దిగుతూ వెనక్కి చూశా, ఎర్రని కర్టెన్స్ వెనుక రెండు కళ్లు మెరుస్తూ.

గైడెన్స్ కోసం రామారావు గారింటికి వెళ్లేవాణ్ని.

వెంట ఆ నల్లమ్మాయి.

బహుశా, ఆ నల్లమ్మాయి వల్ల రేణుకకి గుర్తింపు వచ్చిందా అనిపించేది.

నల్లమ్మాయితో చేతిలో చేయి వేసుకుంటూ, హత్తుకు నడుస్తూ, పెద్దగా నవ్వుతూ మాట్లాడడం... యివన్నీ ఆమె తన ప్రత్యేకతని పెంచుకోడానికి అన్నట్టు వుండేవి.

విశేషమేమిటంటే, రేణుక స్నేహాన్ని కోరే వాళ్లందరూ, ఆ నల్లమ్మాయితో స్నేహం చేసే వాళ్లు.

చిలిపిగా మొదలైన మా స్నేహం మమ్మల్ని చాలా దగ్గరకు చేర్చింది. రేణుక ఆకర్షణ నుంచి తప్పించుకోలేక పోయే వాణ్ని.

చివరి రోజున నా చేతిని తన చేతిలోకి తీసుకుని, "రవీ, అమ్మ, నాన్న లేని దాన్ని. అన్నయ్య, వదిన దగ్గర పెరిగా. తర్వాత నువ్వే నాకు దగ్గరైన వాడివి. తొందరగా నన్ను పెళ్లి చేసుకుని,నీతో తీసుకుని వెళ్లిపో, నేనుండలేను" బేలగా ఏడిచిందామె.

ఆ రోజు మాటిచ్చా, ఆమెని త్వరలో పెళ్లి చేసుకుంటానని.

మళ్లా ఇంత కాలానికి.

ఆమెపైన ప్రేమా!ఆకర్షణా! చెప్పలేను.

'కామం' మాత్రం కాదు. ఆమెను నేనెప్పుడూ అలా చూడలేదు.

ఇంత కాలమూ మరచిపోయినా, మళ్లా ఈరోజు ఆమె ఆకర్షణ నుంచి తప్పించుకోలేక పోతున్నా.

పదేళ్ల తర్వాత మళ్లా- ఈ కలకలం నా జీవితంలో. రాత్రల్లా నిద్రలేదు. రేణుకని మొదటిసారి చూసిన రాత్రి కూడా నిద్రలేదు.

"ఏమిటి వ్యాపారంలో ఏమైనా సమస్యలా" అడిగింది మా ఆవిడ.

"ఏం లేదు, పడుకో" అన్నా.

నా వ్యాపార సమస్యలతో తనని విసిగించనని ఆమెకి తెలుసు. అందుచేత నన్ను పెద్దగా పట్టించుకోలేదామె.

మర్నాడు సాయంత్రం ఐదింటికల్లా ఆఫీసు నుంచి వచ్చా. త్వరగా తయారయి, ఆ రెంటికి బయటకు బయల్దేరా.

"ఎక్కడికి, పార్టీకా..!"

"అవును, లేటవుతుంది. నువ్వు, పిల్లలూ భోజనం చేయండి" అని కారు డోరు తెరిచా.

శివాజీకేఫ్ సెంటర్‌లో మల్లెపూలు తీసుకున్నా. స్వీట్ ప్యాకెట్ తీసుకున్నా రేణుక పిల్లలకి. ఆయన అభిరుచులేమిటో తెలియవు గదా!

"రా, రవీ" ఆహ్వానించిందామె. కాలింగ్ బెల్ నొక్కగానే, తలుపు తీస్తూ.

మళ్లా ఎవరూలేరు. పూలు, స్వీట్స్ ఇచ్చా.

తలలో మల్లె పూలు తురుము కుంది.

ఆమె ఎందుకో ప్రత్యేకంగా అలంకరించుకున్నట్టుగా వుంది.

"ఈ నాల్గు గోడల మధ్య ఎందుకు, విశాల ప్రపంచంలోకి వెళ్దామా" అంది.

కాదనలేదు నేను.

కారెక్కిన తర్వాత, "బ్యారేజి వైపు పోనివ్వు" అంది.

"బ్యారేజి..." నేను తడబడ్తూ అడిగా.

"డోంట్ వర్రీ... మనల్ని ఎవరూ గుర్తు పట్టరులే" నా అహం మీద దెబ్బ తీసినట్టనిపించింది.

"ఛ, ఛ, అదేం లేదు. ఎక్కడైనా హోటల్‌లో కూర్చుందామా అని... ఎనీ హౌ బ్యారేజి వైపు వెళ్దాం" అన్నా.

**పొమాటోలు!**

అతనొక చిన్న రైతు పేరు భావాజీ. తన పొలంలో యాభై బంగాళా దుంపల మొక్కలున్నాయి. చిత్రమేమిటంటే ఈ రైతు బంగాళాదుంపల మొక్కలకు పై భాగంలో టొమాటోలు వేసి, మొక్కల వేళ్ళకు బంగాళాదుంపలు పండాయి. ఒకే చెట్టుకు రెండు రకాల కాయగూరలను పండించిన భావాజీ అదృష్టవంతుడే సుమా! అన్నట్టు ఈ భావాజీ ఎవరో కాదు — మన ఆంధ్రుడే! పర్లాకిమిడి తాలూకాలోని ఓ గ్రామంలో నివసిస్తున్నాడు. ఆ పండిన పంటను 'పొమాటోలు' అంటే బావుంటుందేమో!

—కొడిమెల

## తెల్ల మచ్చలకు చికిత్స



తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగుచేసేందుకుగాను మా మందు కనిపెట్టబడింది. చికిత్సను గమక పూర్తిగా పొందితే మచ్చల రంగుమారి శరీరానికి మును పటి రంగు తిరిగి వస్తుంది.

జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది. మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి. మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారణకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది. రోగుల వయస్సుతోసహా జబ్బు పూర్తి వివరాలను వ్రాయండి.

### తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టును డై చెయ్యనవసరం లేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి. జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టురాలిన ప్రదేశాన కొత్తజుట్టు వస్తుంది. ఇది మెదడును చల్లపరుస్తుంది. ఒక కోర్స్‌లో 3 ఫైల్స్ ధర రూ. 80/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

**Shyam Ayurved Bhavan(W.A.)**
**P.O. Katri Sarai (Gaya)**

## దాంపత్య జీవితాన్ని ఆనందించండి



బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బల హీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి ఆనంద భరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా...? అయితే రహస్యమైన మీ జబ్బుయొక్క పూర్తి వివరాలను వ్రాయండి. దాంపత్య జీవితంలోగల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి.

**SHYAM AYURVED BHAVAN (A/GR)**
**P.O. KATRI SARAI (GAYA)**


ఆమె దూరంగా కూర్చుని, బయటకు చూస్తోంది.

బ్యారేజీ మీద మధ్యలో రోడ్డు మీద కారాపబోతే, "ఇంకా పోనివ్వు" అంది.

"ఆ గుడివైపు..."

"గుడి...?"

"గుడి కాదులే, అక్కడికి."

నేను కారుని గుడి దగ్గర ఆపబోయా, ఇంకా పోనివ్వ మంది.

ముందుకి పోనిచ్చి, కారాపా.

ఇద్దరు కారు దిగాం.

వేసవి కాలం. కృష్ణానది మీదుగా చల్లని గాలులు వీస్తున్నాయి.

నది ఒడ్డున మెట్లు దిగాం.

"ఇసుకలో నడుద్దాం" అంది.

నడుస్తున్నాం... ఆమె నాకు దగ్గరగా... ఇంకా దగ్గరగా... ఏదో వింత అనుభూతి.

ఈ పదేళ్ళలో నా భార్యతో కూడా యీ నది లోని ఇసుక తిన్నెల మీద నడవలేదు, ఇంత చల్లని సాయంత్రం యిలా గడపలేదు.

ఆమె నా చేతిలో చేయి వేసింది.

"రవీ."

"ఊఁ"

"బాగుంది కదూ"

"ఊఁ"

ఇసుకని కాళ్ళతో తన్నుతూ పరుగులు తీసింది.

ఆల్చిప్పలేరింది.

చిన్న, చిన్న పురుగులతో ఆడుకుంది.

ఆమె వెంట నేనూ పిచ్చిగా పరుగులు తీశా.

నేనూ ఆల్చిప్పలు ఏరా.

ఇసుకని తన్నా.

పురుగులని కాలితో గాలిలోకి విసిరా.

చిన్న పిల్లవాడ్నయి పోయా.

దూరంగా... దూరంగా... జనసమర్థానికి దూరంగా వెళ్ళాం.

అలసిపోయినట్లుగా కూర్చుంది.

నేనూ కూర్చుండిపోయా.

చల్లని యిసుక.

చల్లని గాలి.

అనుకల్పితంగా యిసుకపైన పరుండిపోయా.

"ఆగు, పరుపు వేస్తా" అందామె.

ఆశ్చర్యపోయా.

ఆమె సడెన్‌గా తన చీర విప్పి, యిసుకపైన పరచి,

"ఇప్పుడు పడుకో" అంది.

నేను తేరుకోలేకపోయా.

"మరి దిండో" అన్నా చిలిపిగా

"నా జాకెట్టు నీ తల గోడగా సరిపోదు. నీ ప్యాంటు, షర్టుని తలగడగా పెట్టుకో" అన్యాప దేశంగా అందామె.

ఇచ్చిన సలహా పాటించా.

"రా పక్కన కూర్చో" అన్నా.

ఆమె కూర్చుంది. ఆమె చేతిని నా చేతిలోకి తీసుకొన్నా

"రేణూ, యిది నిజమేనా"

గిచ్చింది.

"అబ్బా" అన్నా.

"ఐతే, నిజమే."

ఆమెని నాపైకి లాక్కున్నా.

పైన ఆకాశం, నక్షత్రాలు, చంద్రుడు పోటీ పడ్తున్నట్టు వెలుగులు విరజిమ్ముతున్నారు.

కృష్ణా నదిలో దూరంగా చిన్న అలల శబ్దం. దగ్గరలో ఎవరూ లేరు.

**ఈ విశాల ప్రపంచంలో... ఈ విశాలమైదానంలో... ఆమె, నేను... అంతే.**

**"రవీ! జీవితంలో పోగొట్టు కున్నది యీరోజు లభించింది?" ఆమె నాలో ఐక్యం అయిపోతూ అంది.**

నిజమే, జీవితంలో పోగొట్టుకున్నవి మళ్ళా దొరుకుతాయనే నమ్మకం లేని వాడ్ని.

పావు గంట తర్వాత యిద్దరం అలిసిపోయాం.

ఆమె ఆకాశంలోకి చూస్తోంది.

రెండు కొండల మధ్య ప్రవహించే సెల యేరులా వుంది. ఆమె మెడలో గొలుసు. దానితో ఆడుతూ, "నక్షత్రాలు లెక్కపెడ్తున్నావా" అన్నా.

"లేదు. చంద్రుడ్ని చూస్తున్నా. యిన్ని నక్షత్రాలున్నా, చంద్రుడొక్కడే కదా!" ఆమె నా చేతులని గుండెలపైకి తీసుకుంది.

"ఏం, నీ చంద్రుడు గుర్తుకొచ్చాడా" ఆమె భర్త నుద్దేశించి అన్నా.

"నా చంద్రుడు నువ్వే" ఆమె నా చేతిని గుండెల కదుముకుంటూ.

"రేణూ, చెప్పలేదు... నీ భర్త...పిల్లలు..."

"ఈ సంతోష సమయంలో ఆ వివరాలు అవసరమా రవీ!... చూడు, ఆ అనంత ఆకాశం. ఆ తారలు... ఆ చంద్రుడు... ఆ క్రిష్ణమ్మ... ఎవరూలేని యీ ప్రపంచంలో నీకు నేను, నాకు నువ్వు... నేను ఊహించుకొన్న ప్రపంచం, యింత కాలానికి... నిజమైన కలయిది... ఈ

నిజాన్ని కల, కల్ల అని గుర్తు చేసుకోమంటావా!... నా మీద నీకున్న ప్రేమ తెలుసు... నన్ను మరచిపోలేక నీ కూతురుకి నా పేరు పెట్టుకున్నావ్. కట్టుకున్న భర్త ఏ నాడూ నన్ను ప్రేమగా 'రేణూ' అని పిలవలేదు. కామంలో పైశాచికత్వం నింపుకొన్న మనిషి వాడు. నన్ను హింసించి, దిక్కులు పిక్కటిల్లేలా 'అమ్మా, అమ్మా' అని రోదన చేస్తూ వుంటే, సిగరెట్టుతో కాల్చి, బ్లేడుతో నాకు గాయాలు పెట్టి, నేను బాధతో మెలికలు తిరిగిపోతున్నప్పుడు, తన కామాన్ని తీర్చుకునేవాడు. నాల్గు సంవత్సరాలు అతని రాక్షస రతితో బాధపడి, విడాకు లిచ్చి, బయటపడ్డా. కొంతకాలం ఒంటరిగా, హాయిగా గడిపా. అప్పుడు శేఖర్ పరిచయం అయ్యాడు. రోజూ ఆఫీసు నుంచి వస్తున్నప్పుడు వెంటపడేవాడు. రోమియో అనుకున్నా. నా కోసం ప్రాణాలర్పించటానికైనా సిద్ధమన్నాడు. దెబ్బ తిని వున్న నాకు అతను అమృతమూర్తిలా కనపడ్డాడు. పెళ్ళి చేసుకుంటానన్నాడు. గుడికి వెళ్ళి, దండలు మార్చుకున్నాం.

"రోజూ రాత్రిళ్ళు వెళ్ళేవాడు. రైల్వేలో నైట్ డ్యూటీ అనుకున్నా. గర్భవతయ్యా. ఆఫీసులో భర్త పేరడిగారు. చెప్పా. అదే విషయాన్ని మరునాడతనికి చెప్పా."అలా ఎందుకు చెప్పావ్? నాకు యిప్పటికే పెళ్ళయింది, యిద్దరు పిల్లలు. మళ్ళా నీ భర్త అంటే నన్ను జైలులో పెడ్తారు." అదొక షాకు నాకు. అందుకన్న మాట. రాత్రిళ్ళు నా దగ్గరకు రానిది.

నన్ను నిజంగా ప్రేమించి, వదలలేక, అలా అబద్ధం ఆడానని చెప్పాడు.

మోసపోయా.

ఏమీ చేయలేక, అతనే భర్తగా జీవితాన్ని సాగించా. ఇద్దరు పిల్లలు.

అతను మొదటి భార్యతోనే కాపురం చేస్తూ, అప్పుడప్పుడూ నా దగ్గరకు వచ్చేవాడు.

ఆఫీసులో, స్కూలులో అతనినే నా భర్తగా రిజిస్టరు చేయించా. కాని, అతని కది యిష్టం లేదు.

ఆ నిజాన్ని ఒప్పుకునే ధైర్యం లేదు. ఇప్పుడు నా దగ్గరకు రావటం కూడా మానేశాడు.

పిల్లలకి యీ నిజాలు తెలియటం యిష్టం లేక, రెసిడెన్షియల్ స్కూలులో చేర్పించా.

మళ్ళా ఒంటరి జీవితం. నా ఒంటరి జీవితానికి, నా ప్రతీక్షకి ఫలితం నువ్వు...

నేనిప్పుడు చచ్చిపోయినా ఫర్వాలేదు. నా పిల్లల కోసం చెరి రెండు లక్షలు ఇన్స్యూర్ చేశా. వాళ్ళు అనాథలు కారు"

హిస్టీరికల్‌గా మాట్లాడుతున్న ఆమెను, "ఛా, ఛా ఎందుకూ మాట్లాడ్తావ్... నువ్విన్ని కష్టాలు పడ్డాననుకోలేదు. నేనున్నాగా" అని ఓదార్చబోయా.

నా తలని ఆప్యాయంగా నిమిరింది.

అనిర్వచనీయమైన అనుభూతిని పొందా.

అలా యింత సేపో! నిశీథిలో నిశ్శబ్దం.

"లేద్దామా" అంది.

"వద్దు జీవితంలో ఒక మారు పోగొట్టుకున్నా... రెండో మారు పోగొట్టుకునే ధైర్యం లేదు నాకు."

"ఆ ధైర్యాన్ని నేనిస్తాలే. నీ జీవితంలో ఈ రేణుక యింక అణువణువునా వ్యాపిస్తుంది" అంటూ ఆమె నన్ను తనలోకి ఐక్యం చేసుకుంది.

ఎప్పటికో లేచాం.

ఆమె చీర కట్టుకుంది.

నేను నలిగిన ఫ్యాంటు, షర్టు వేసుకున్నా.

ఇసుక తిన్నెల మీద నడుస్తున్నాం.

ఆమె ఎంతో ఉత్సాహంగా వుంది.

ఉండుండి, పరుగులు తీస్తోంది.

నాకు ఓపిక లేదు. నెమ్మదిగా నడుస్తున్నా.

ఆమె ముందు.

నేనెక్కడో వెనుక.

వెన్నెల తెరలు ఇసుక మీదపడి, యిసుక మీద ప్రకాశిస్తోంది.

"రవీ..." బిగ్గరగా అరుపు.

"రేణూ..." అంటూ కంగారుగా పరుగుతీశా

"రవీ... ఊబిలో కూరుకు పోతున్నా"

రేణు ఊబిలో నడుం వరకు కూరుకు పోయింది. నేనామెను పైకి లాగుదామని చేయి అందించా.

ఇంకా వెళ్తోంది.

లోపలికి... లోపలకి... భూమి లోపలికి

భూమిలో అంతర్వాహినిలా ప్రవహిస్తున్న క్రిష్ణమ్మ లోకి.

మృగత్వం, స్వార్థం, మోసపూరితమైన ప్రపంచాన్ని కాదని భూమాత ఒడిలోకి...

"వద్దు రవీ, వద్దు... ఈ ఊబిలోకి నువ్వు రావద్దు... వెళ్ళు... రవీ... దూరంగా వెళ్ళు... రవీ..." అంటూనే ఆమె యింకా... యింకా... లోపలికి వెళ్ళి పోయింది.

ఆమెని పూర్తిగా తనలో యిముడ్చుకున్న భూమాత ఏమీ ఎరుగుని దానిలా మౌనంగా, నిశ్శబ్దంగా వుంది. ■

# మహనీయుల ముచ్చట్లు




ప్రసిద్ధ నాటక రచయిత షేక్స్‌పియర్ చిన్నప్పుడు చనిపోయిన పశువుల తోళ్ళు నల్చి అమ్మేవాడు. ఒకసారి తన రైతు పొలంలో చిన్న దొంగతనం చేస్తూ వుండగా ఆ రైతు కంటబడ్డాడు. రైతుకు చిక్కితే తంతాడని భయం వేసి పరుగు లంకించుకున్నాడు. ఆ పోవటం పోవటం అనేక ఊళ్ళు తిరిగి చివరకు లండన్ చేరాడు. ఒక డ్రామా ట్రూపులో చేరాడు. నటుడిగా రాణించలేదు.

ఇక ఆ పని మానుకొని నాటకాలు రాయటం ప్రారంభించి గొప్ప నాటక కర్త అయ్యాడు. ప్రపంచ ప్రఖ్యాతి పొందాడు.

ఇక ప్రఖ్యాత చరిత్రకారుడు, రచయిత హెచ్.జి.వెల్స్ చిన్నప్పుడు అల్లరి చేసేవాడు. తుంటరి కుర్రాళ్ళను వెంటేసుకుని అప్రాచ్యపు పనులు చేయడమేగాక క్లాసులు ఎగ్గొడుతూ వుండే వాడు. సంతుళ్ళను ఆట పట్టించేవాడు. ఒక సారి దొంగతనంగా చెట్టెక్కి కాయలు కోస్తూ వుండగా కాలు జారి క్రింద పడ్డాడు. కాలు విరిగి ఒక సంవత్సరం ఆసుపత్రిలో వుండాల్సి వచ్చింది. ఆసుపత్రిలో కాలం జరగడం కోసం పుస్తకాలు చదవడం ప్రారంభించి పుస్తకాల్లోనే పూర్తిగా నిమగ్నమై ప్రసిద్ధ రచయితగా మారిపోయాడు.

— వెమూరి జగపతిరావు